# ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

No. P1/20(01)/2025-ZSTC-VJA

జోనల్ సిబ్బంది శిక్షణా కళాశాల
విజయవాడ, తేది. 12.11.2025.

## పత్రికా ప్రకటన

## ఆర్టీసీ లో అప్రెంటిస్ షిప్ కొరకు దరఖాస్తుల స్వీకరణ

ఏ.పి.యస్.ఆర్.టి.సి. నందు అప్రెంటిస్ షిప్ చేయుటకు ఆసక్తి గల I.T.I ఉత్తీర్ణులైన అభ్యర్థులు తేది. 15-11-2025 నుండి 30-11-2025 వ తేదీవరకు www.apprenticeshipindia.gov.in website నందు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొనవలెను. 30-11-2025 వ తేదీ తర్వాత దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులు పరిగణన లోనికి తీసుకొనబడవు.

అభ్యర్థులు ఈ క్రింద తెలిపిన సూచనలన్నీ చదివి వాటిని తప్పనిసరిగా పాటించ వలసినదిగా కోరడమైనది.

ముఖ్య గమనిక :- ఎన్టీఆర్, కృష్ణా, పశ్చిమ గోదావరి, ఏలూరు, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల నందు ఉన్న I.T.I. కాలేజీ ల నుండి ఉత్తీర్ణులైన వారు మాత్రమే అర్హులు.

### జిల్లాల వారీగా Trades యొక్క ఖాళీల వివరములు:

| TRADE | డీజిల్ మెకానిక్ | మోటార్ మెకానిక్ | ఎలక్ట్రీషియన్ | వెల్డర్ | పెయింటర్ | మెషినిస్ట్ | ఫిట్టర్ | డ్రాఫ్ట్స్ మన్ (సివిల్) | మొత్తము |
|---|---|---|---|---|---|---|---|---|---|
| కృష్ణా | 26 | 1 | 7 | 1 | 0 | 0 | 2 | 1 | 38 |
| NTR | 56 | 1 | 17 | 2 | 1 | 3 | 6 | 1 | 87 |
| గుంటూరు | 28 | 1 | 8 | 1 | 1 | 0 | 2 | 0 | 41 |
| బాపట్ల | 16 | 0 | 4 | 0 | 0 | 0 | 2 | 0 | 22 |
| పల్నాడు | 30 | 1 | 8 | 1 | 0 | 0 | 3 | 1 | 44 |
| ఏలూరు | 20 | 1 | 6 | 0 | 1 | 0 | 2 | 0 | 30 |
| పశ్చిమ గోదావరి | 20 | 1 | 6 | 1 | 0 | 0 | 1 | 0 | 29 |

## Apprenticeship పోర్టల్ నందు అప్లై చేసుకునే విధానము:-

**APPRENTICESHIP** కొరకు అప్లై చేయుటకు Candidate తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే **e-mail ID**, **Password** కలిగి ఉండాలి.

**APSRTC లో APPRENTICESHIP** కొరకు అప్లై చేయుటకు అభ్యర్థులు వారి యొక్క సర్టిఫికెట్స్ ను **www.apprenticeshipindia.gov.in** పోర్టల్ నందు తప్పనిసరిగా **UPDATE** చేసుకొనవలెను.

Apprenticeship కొరకు అప్లై చేసుకోవాలనుకునే అభ్యర్థులు ముందుగా తప్పనిసరిగా **www.apprenticeshipindia.gov.in** పోర్టల్ నందు **Candidate Registration** చేసుకొని ఉండవలెను. రిజిస్టర్ అయిన అభ్యర్థికి, Apprentice Registration Number ఈ విధముగా వస్తుంది. (Ex. A0320541687).

Contd. ... 2.

Scanned with OKEN Scanner

## CANDIDATE REGISTERATION మరియు PROFILE UPDATE చేసుకునే విధానము:

1. www.apprenticeshipindia.gov.in పోర్టల్ ను Open చేయవలెను.
2. Home page నందు Right side Corner లో ఉన్న Login / Register మీద క్లిక్ చేసి, "Candidate" అనే option మీద క్లిక్ చేయవలెను.
3. Registration Form open అవుతుంది. మీ యొక్క వివరములు (NAME, Family, Contact number, e-mail ID మరియు Pass word etc,.) పూర్తి చేసి Submit మీద క్లిక్ చేయవలెను.
4. మీకు Registration No. (Ex. A0320541687) వస్తుంది.
5. మీ యొక్క Registered mail కి వచ్చిన Activation link మీద క్లిక్ చేస్తే, Login page Open అవుతుంది.
6. Email ID, Password.....ఇవ్వాలి. (మీరు రిజిస్ట్రేషన్ సమయం లో నమోదు చేసినది ఇవ్వాలి.)
7. Tick box మీద క్లిక్ చేసి, capcha verify చేసి, Login మీద క్లిక్ చేయవలెను.
8. మీ యొక్క Registered మొబైల్ నంబర్ లేదా **e-mail** కి వచ్చిన OTP ని ఎంటర్ చేసి SUBMIT చేస్తే మీ ప్రొఫైల్ open అవుతుంది.

> ముఖ్య గమనిక :- Candidates వారి యొక్క Profile నందు తప్పనిసరిగా Aadhaar card (e-KYC) నమోదు చేసుకొనవలెను. మరియు Aadhaar Card లో ఉన్న వివరములు, SSC (10 వ తరగతి) Certificates లో ఉన్నటువంటి వివరములతో తప్పనిసరిగా సరిపోలవలెను. (Ex. Candidate Name, Date of Birth, Father & Mother Name etc,.)

9. ఇప్పుడు Profile నందు మీ యొక్క పూర్తి వివరములు Update చేసుకొనవలెను. మరియు ముఖ్యమైన Documents Upload చేయవలసిన దగ్గర వాటికి సంబంధించిన సరైన Documents ను Upload చేయవలెను. ముఖ్యంగా,..... **Education Qualification option** వద్ద ...

   మొదట SSC కి సంబంధించిన వివరములు ఎంటర్ చేసి, SSC Certificate upload చేయవలెను.

   మరలా ఇంకొకసారి Education Qualification మీద క్లిక్ చేసి, తప్పనిసరిగా ITI Marks list మరియు NCVT Certificate ఈ రెండు Certificates కలిపి ఒకే Certificate గా merge చేసి Upload చేయవలెను.

10. Profile అంతటిని పూర్తిగా update చేసికొని అన్నీ సరిగా ఉన్నవని నిర్ధారణ చేసుకున్నతర్వాత మాత్రమే Submit/Saveచేయాలి.
11. Profile మొత్తం పూర్తిగా Update చేసుకున్న తర్వాత, మీ యొక్క ప్రొఫైల్లో పైన ఉన్న **"Apprentice Opportunities"** పై క్లిక్ చేయాలి.
12. అక్కడ ఉన్న Options menu నందు ఈక్రింది విధముగా ఎంటర్ చేయాలి.

| | | |
|---|---|---|
| **Select Course Type** | : | **Designated** |
| **Select Course** | : | **సంబంధిత Trade (Ex: Diesel Mechanic, Electrician etc,.)** |
| **Search Locations** | : | **Andhra Pradesh** |

Contd. ... 3.

Scanned with OKEN Scanner

**Search by Establishment Name** :- వద్ద ఎన్టీఆర్, కృష్ణా, పశ్చిమ గోదావరి, ఏలూరు, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల నందు I.T.I ఉత్తీర్ణులైన వారు ఈక్రింద తెలిపిన విధముగా **అప్లై చేయదలచిన Establishment Name** ను ఎంచుకుని సంబంధిత TRADE నందు పోర్టల్ ద్వారా **Online** లో మాత్రమే APPLY చేసుకొనవలెను.

| Sl.No. | District | Name of the Establishment |
|---|---|---|
| 1 | NTR | APSRTC NTR |
| 2 | KRISHNA | APSRTC KRISHNA |
| 3 | West Godavari | APSRTC West Godavari |
| 4 | ELURU | APSRTC ELURU |
| 5 | GUNTUR | APSRTC GUNTUR |
| 6 | BAPATLA | APSRTC BAPATLA |
| 7 | PALNADU | APSRTC PALNADU |

13. వివరాలన్నీ సరిచూసుకొని, ప్రక్కనే ఉన్న "APPLY" మీద క్లిక్ చేస్తే అప్లై చేయబడుతుంది.
14. "SUCCESSFULLY APPLIED" అనే మెసేజ్ వస్తుంది.

మీరు అప్లై చేసినట్లు మీయొక్క ప్రొఫైల్ లో APPLICATIONS నందు కూడా చూసి నిర్ధారణ చేసుకొనవచ్చు.

## సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ విధానము:

**APSRTC** నందు **Apprenticeship** చేయుట కొరకు **www.apprenticeshipindia.gov.in** నందు **Online** లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు, తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు ఒక జత జిరాక్స్ కాపీలు, 2 పాస్ పోర్ట్ సైజు ఫోటోల తో, చెరువు సెంటర్, విద్యాధరపురం, విజయవాడ నందు గల జోనల్ సిబ్బంది శిక్షణా కళాశాల వద్దకు వెరిఫికేషన్ కొరకు తదుపరి మేము తెలియ జేయబోయే తేదీలలో లలో మాత్రమే ఉదయం **10.00** గంటల కు హాజరు కావలయును.

వెరిఫికేషన్ జరుగు తేదీలు దిన పత్రికల ద్వారా గానీ, **APSRTC website www.apsrtc.gov.in** ద్వారా గానీ తెలియజేయబడును.

వెరిఫికేషన్ కొరకు హాజరైనప్పుడు అభ్యర్థులు క్రింద తెలిపిన విధముగా తమ ఒరిజినల్స్ తో పాటు ఒక జత జిరాక్స్ కాపీలు తీసుకుని రావలెను.

1. **www.apprenticeshipindia.gov.in** పోర్టల్ నందు **Online** లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్ధి యొక్క **Registration** నంబర్ తో కూడిన ప్రొఫైల్.
2. **S.S.C. Marks List.**
3. **ITI Marks list (Consolidated Marks Memo).**
4. **NCVT Certificate** (తప్పని సరి).
5. కుల ధృవీకరణ పత్రము : **SC/ST/BC** (పర్మినెంట్ సర్టిఫికేట్ కావలెను. లేని యెడల, ఆరు నెలల లోపు జారీ చేయబడిన తాత్కాలిక కుల ధృవీకరణ పత్రము).
6. దివ్యాంగులైనచో **(Physically Handicapped)** ధృవీకరణ పత్రము.
7. మాజీ సైనికోద్యోగుల పిల్లలైనచో ధృవీకరణ పత్రము.
8. **NCC** మరియు **SPORTS** లో ప్రవేశము కలిగియున్నచో సంబంధిత ధృవీకరణ పత్రములు.
9. ఆధార్ కార్డు
10. **PAN Card / Driving Licence** మరియు
11. రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు.

Contd. .......4,

Scanned with OKEN Scanner

**రుసుము:-** వెరిఫికేషన్ కొరకు హాజరయ్యే అభ్యర్ధులు **Rs.**118/- (**Rs.**100+18 GST) ప్రాసెసింగ్ ఫీజు నిమిత్తము చెల్లించి రసీదు పొందవలెను.

సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ జరుగు తేదీలు దిన పత్రికల ద్వారా గానీ, **APSRTC website** **www.apsrtc.gov.in** ద్వారా గానీ తెలియజేయబడును.

**ముఖ్య గమనిక:-**

1. ఆన్ లైన్ నందు **30.11.2025** తేదీ లోగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్ధులు మాత్రమే వెరిఫికేషన్ కొరకు హాజరు కావలెను. ఆన్ లైన్ లో సమర్పించిన దరఖాస్తులు మాత్రమే స్వీకరించబడును. మరి ఏ ఇతర మాధ్యమాల ద్వారా సమర్పించిననూ స్వీకరించబడవు.
2. **Profile** నందు తప్పనిసరిగా **Aadhaar card (e-KYC)** నమోదు చేసుకొనవలెను. మరియు **Aadhaar Card** లో ఉన్న వివరములు, **SSC** (10 వ తరగతి) **Certificates** లో ఉన్నటువంటి వివరములతో తప్పనిసరిగా సరిపోలవలెను.
3. పోర్టల్ నందు అప్రెంటిస్ షిప్ కొరకు **Apply** చేయునప్పుడు ఏవైనా సందేహములు ఉన్న యెడల, మీరు మీయొక్క **Govt. I.T.I.** కాలేజీ ల నందు సంప్రదించవచ్చును.
4. ఈ ప్రకటన మీకు దగ్గరలో ఉన్న డిపో మేనేజర్ వారి కార్యాలయం నోటీసు బోర్డు నందు కుడా చూడవచ్చును.
5. ఈ ప్రకటన **APSRTC website** **www.apsrtc.ap.gov.in** నందు కుడా చూడవచ్చును.

వి. నీలిమ

ప్రిన్సిపాల్,

జోనల్ సిబ్బంది శిక్షణ కళాశాల ,

విజయవాడ.

1. ఈ ప్రకటన కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ఏలూరు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల డిపో మేనేజర్ లు వారి డిపో నోటీసు బోర్డు నందు ప్రదర్శించవలసినదిగా కోరడమైనది.
2. ఈ ప్రకటన కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ఏలూరు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల నందు ఉన్న **Govt. & Pvt. I.T.I. Colleges** వారు, వారి యొక్క **College** నోటీసు బోర్డు నందు ప్రదర్శించవలసినదిగా కోరడమైనది.
3. విలేఖర్లు:- సాక్షి, ఈనాడు, ఆంధ్రజ్యోతి :- కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ఏలూరు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల వారికి తమ దిన పత్రిక ల నందు ప్రకటించవలసినదిగా కోరడమైనది.

--- xxx ---

Scanned with OKEN Scanner